
# సత్తో చిత్తో కైసత్తో



వుప్పల లక్ష్మణరావు

అవును – "ఆడు ఆకలిమీద అలిగి నిద్దర తీస్తున్నాడు. మరి నెగడు. అడిది పెద్ద నిద్దర" [యీ మాటల్తో ప్రారంభ మవుతుంది. శ్రీమతి పట్నాల పుష్పలత మా "వికాసం" వారాంతపు సమావేశంలో చదివిన వొక కథ.]

ఆ మాటకొస్తే, ఈ భూప్రపంచంలో ప్రతి సెకండుకీ ఓ మనిషి జీవయాత్ర ముగించుకుంటున్నాడు— విజయదశమి నాడు చస్తే పుణ్యం. భీష్మ ఏకాదశినాడు చస్తే స్వర్గారోహణ. మహాలయంనాడు చస్తే ఇహ తద్దినాలే పెట్టక్కర్లేదు. చివుకుల ద్వాదశినాడు చస్తే ఆడది రంభై ఇంద్రసభా వైభోగం అనుభవిస్తుంది. మొగాడైతే స్వర్గంలో నిత్యం రంభా సంభోగమే. ఇహ యేరోజు యేప్రాణి కాశీలో చచ్చినా గంగామాయి కడుపులో లీలలాడే మొసళ్ళనోటపడి, తను మొయ్యలేనంతటి పుణ్యం మూటకట్టుకు స్వర్గంలో శాశ్వతంగా కాలక్షేపం చెయ్యొచ్చు. మరి బరంపురంలో కళ్ళు మూస్తే నీలకంఠేశ్వరుడున్నాడుకదా. పార్వతీదేవి వొళ్ళో గణేశుడై యెలకమీదెక్కి స్వర్గలోకంలో సంచారం చేయొచ్చు. మలేష్యా గగన సీమకెకూడా వెళ్ళొచ్చేవో! పొట్ట పగిలేటట్టు ఉండ్రాళ్ళు తింటూ మోక్షం అనుభవించొచ్చు. అందుకోసమేకాదు చస్తా. పట్టెడు పొడి మెతుకుల్లేక గుక్కెడు కుడితి గంజిలేక, కొండనాలిక్కి ఖబురందడానికేనా పిసరంత రొట్టె పెచ్చులేక, కళ్ళు విడని పసికందు నాలుగుచుక్కలు తల్లి పాలకి నోచుకోక, జబ్బుమనిషికి గంటెడు గంగి గోవుపాలు దొరక్క చచ్చిపోతున్నారు. ఆకలి వస్తుల్తో చావుని కౌగలించుకుంటున్నారు. పెను నిద్దర తీస్తున్నారు. ఆనాడు నిండు చూలాలై వొంటినిచాయ పసుపు అలదుకుని, హంస గమనంతో నడవవలసిన భూదేవి, కరువు రాకాసి కబంధ హస్తాల్లో పడకుండా తప్పించుకుందుకు— పాలిపోయిన మొహంతో, వెన్ను కంటిన కడుపుతో, పగిలి నెత్తురోడుతూన్న పెదాలతో, కన్నీటి బొట్లు సైతం కరువైన కళ్ళతో నా కెదురై పారిపోతూంది. ఆకరువు రాకాసి నోట పడేందుకా అన్నట్టు బస్సు రేపిన దుమ్ము తెర చీల్చుకు ముందుకు సాగిపోతున్న బస్సులో కూచున్న నిలబడ్డ సజీవచ్ఛవాలు. అవి చచ్చిన శవాలు కావు. బతికి బీడీలు కాలుస్తూన్న శవాలు. ఏడుస్తున్న శవాలు. కన్నీటిని తుడుచుకుందుకు వాటి కళ్ళనుంచి నీరూ లేదు. వంటిమీద తువాలూ లేదు. ధూళి కుబ్బు అంచుల చిరుగుల్లోంచి క్షణమాత్రం అవుపడ్డాయి— గాజు గోళీల కనుగుడ్లు, చర్మాన్ని చీల్చి ఆగ్రహంతో పొడుచుకొస్తూన్న యెముకలూ, ఆనప తుంబల్లా పొంగిన కడుపులూ, వెదురు కోలలమాదిరి కాళ్ళూ, చీపురు పుడకల్లాంటి చేతులూ— ఆ చేతుల్లో దయాదాక్షిణ్యాలని మరచిపోయిన ఆకాశం నుంచి రాలని వాన చినుకుల్లా, మానవతని మరచిన బేహారుల హస్తాలనుంచి రాలని బిచ్చపు గింజలకోసం పట్టిన బొచ్చెలు. నా యెదటనుంచి పరుగులు తీస్తూన్న పొలంలో బీటలువారి, నెరియలుకొట్టి, దాహంతో నోరు తెరుచుకున్న నేలమీద, మట్టికొట్టుకుపోయిన మొహంతో నిరాశా భస్మంపూసుకున్న వొంటితో, కణతలరక్త నాళాల్లోంచి చిమ్ముకొస్తూన్న నిస్పృహని అదిమిపట్టుకుందుకా అన్నట్టు, రెండు చేతుల్తో తలకాయ పట్టుకొని, పిరుదుల బొమికలని కప్పుతూన్న గావంచాతో గొంతుకూర్చున్న మనుషులు, అనంతాకాశంలో గోష్పదమంత మేఘంకోసం కాయలుకాసిన కళ్ళతో అర్రులు చాచి పరికిస్తూన్న చిక్కి శల్యమైన బక్కరైతు ....చితిమంటలనుంచి లేచి కూచుంటాయట కొన్ని శవాలు — నిప్పులు కురుస్తూన్న ఆ బీరెండలో నీటికోసం తపస్సు చేస్తూన్న ఆ జీవచ్ఛవం కంటికి అక్కడ వెలసిన భగీరదుడు కాడు— మారణహోమగుండాన్ని మరిపిస్తూన్న ఆకసంలో మనిషి పిడికిటంతటి మబ్బైనా కానరాలేదు. శివుడి జటాజూటం నుంచి

---

"ఈ శవాల గొంతుల్ని గుక్కెడు కలితోనో, గంజినీళ్ళతోనో తడపడానికి మిల్లుల గోదావుల్లో, ముక్కి మూల్గుతున్న గోనె సంచుల్లోంచి గింజలు వెలికివచ్చి వెలుగు చూడనే చూడవా?"

---

## జోకాభిరామాయణం

గోపి : ఒక ప్రేమ కథ మూడు ముక్కల్లో చెప్పరా రాము.

రాము : ఏముంది. అతను ప్రయత్నిం



చాడు, ఆమె సిగ్గుపడింది, పాప ఏడ్పు వినిపించింది.

★

ఇద్దరు మూర్ఖులు ఒకచోట కలిసి—

మొదటివాడు : నన్ను మొదటిరకం మూర్ఖుడని అందరితో ఛెప్పడంలో నీ ఉద్దేశమేమి?

రెండవవాడు : నేను నిన్ను మొదటి రకం అని చెప్పలేదు.

—గౌరి

★

"మా వారికి క్షణం తీరిక వుండదు. అస్తమానం డబ్బు లెక్కపెట్టుకోవటమే సరిపోతుంది." గొప్పగా చెప్పింది లక్ష్మి, కుమారితో.

"బిజినెస్ మాగ్నెట్టా?" ఆశ్చర్యంగా అడిగింది కుమారి.

"కాదు, బస్ కండక్టరు" అంది లక్ష్మి.

—వి. యస్. వి. ప్రసాద్

✿

"ఆయన ఇంగ్లీషులో ఉత్తరాలు రాసి గొప్పగా నవ్విస్తాడనుకో."

"అబ్బ! ఆ టెక్నిక్ ఏఁవిటో?"

"ఏఁవుందీ తప్పులు రాయడఁవే."

✿

"ఒసే నువ్వా పిలిచావ్? కుక్క అరచిందనుకున్నా."

"ఛిలేవారే నా భర్తనిపించుకున్నారు."

—కాతిరాజు వేణుగోపాల్, బరంపురం-1

జారిన గంగాధర సరస్వతై అదృశ్యమై పోయింది. దిగ్మండలం - "మిన్నులు పడ్డచోటు" అంటాడు నన్నయ్యగారు — అంచుల దగ్గిర ఎండమావులైనా తొంగి చూడలేదు అతని వంక. అతడి గుండెల్నీ, కళ్ళనీ, వొంటినీ, తూట్లు పొడిచేస్తూన్నవి-శివుని మూడోకంటి జ్వాలాశిఖలు.... ఈ అరకొర ఉసురులతో మృత్యుదిశగా మసులుతూన్న శవాలగొంతుల్ని గుక్కెడు కలితోనో గంజినీళ్ళతోనో తడపడానికి-మిల్లుల గోదాంవుల్లో ముక్కిమూల్గుతూన్న గోనె సంచుల్లోంచి గింజలు. గింజలు, తిండి గింజలు, బియ్యపు గింజలు వెలికివచ్చి వెలుగు చూడనే చూడవా?.... బియ్యపు గింజల మాట మెదడులో మెదలగానే-బస్సు సీటులో నా పక్కనే పదిలంగా ప్రాణప్రదంగా పెట్టుకున్న బియ్యపు తలగడ ఆకురాయిలా కరకుగా తగిలింది అప్రయత్నంగా నా చేతికి. కరకు తలగడని ఆనుకుని కూచున్న మెత్తని వొంటిని అంత అప్రయత్నంగానే తాకింది నా చెయ్యి. మృత్యులోకంలోంచి, ఆకలి లోకంలోంచి, తిండిగింజలు నోచుకోని జనంలోకి మళ్ళింది. నవనీతంలాంటి నా మనస్సు బీదవాడికి పెళ్ళాంవే భార్యట. అవును నేను బీదవాణ్ణే. నా వామాంకాన కూచున్న వనితారత్నం నా సీతాదేవి-అదే నా యిల్లాలు. పక్క సీటులో అక్కడ సుఖాసీనుడై నవ్యక్తికంటె నేను కడుపేదనే బుక్కాపకీరునే. టెర్లిన్‌లాల్చీ జేబులోంచి విల్స్ గోల్డు ఫ్లేక్‌పాకెట్టుతీసి, రెండో జేబులోంచి రాన్సన్ సిగరెట్టు లైటరుతీసి పెదాలతో అదిమిపట్టిన సిగరెట్టుని లైటర్‌ని క్లిక్కుమనిపించి వెలిగించి హుందాగా దమ్ము తీస్తున్నాడు ఆ ఆసాఁవి. చేతి మణి కట్టుకున్న టెలి మాస్టరు ఎలెక్ట్రానిక్ వాచి చూసుకున్నాడు. వేలికున్న వజ్రపుటుంగరాన్ని అలవోకగా సర్దుకున్నాడు. అంతా స్మగుల్డు సరుకు. అసలు మనిషే స్మగుల్డు మనిషిలా వున్నాడు. కుడిచేత్తో నాజూకుగా తల నిమురుకున్నాడు. గల్ఫు స్టేట్సు నుంచి వస్తున్నాడు కాబోలు గిరజా 'హిప్పీ' పరిమాణానికింకా పెరగకుండానే ఆ తురక నవాబులు కత్తిరించేశారు. అందుకు అతనికి కొంచెం చిన్నతనంగానే వున్నట్టుందనుకుంటాను. తలకి పట్టించిన చఁవురు—వెంకటేశం అన్నట్టు చఁవురుకూడా స్మగుల్డు చఁవురే అయి వుంటుంది. మనిషి సన్నగా రివటలా వున్నాడు. పౌష్టికాహారం—స్మగుల్డు టిన్నులతో వచ్చినవే అయిఁ వుంటుంది— తిని కండలు తిరిగి గండర గండడులావున్నాడు స్మగుల్డు క్రీమ్‌తో తెచ్చిపెట్టుకున్న అందంకూడా స్మగుల్డు అందఁవే. అందుకే అందరిచేత మన్ననలు పొందుతూన్నాడు. రెండేళ్ళలో నాలుగంతస్తుల లాడ్జి కట్టించాడు. రెండు ఏ.సి. వైడ్ స్క్రీన్ సినీమా హాల్సుని లీజుకి తీసుకున్నాడు. దాళవాలకీ, పునాసలకీ అతనిపొలాలు ఎప్పుడు 'వెట్' గానేవుంటాయి. అందుకే అతడ్నికండక్టరు స్వయంగా ఆహ్వానించి "స్త్రీలకోసం" అని ఇంగ్లీషున రాసివున్న బోర్డుదగ్గర వున్న సీటులో కూచోబెట్టాడు. అవును. కండక్టరు మొహంలో భావి రాజకీయ నాయకుడి వర్చస్సు ప్రస్ఫుటంగా కనబడుతూనే వుంది. ఆ స్మగుల్డ్ వ్యక్తి మెడలో—నడమంతరపు సిరిలో తులతూగుతూన్న మంత్రివర్యుని మెడలో తూగాడుతున్న పూలహారంలా ఊగులాడుతున్న పూలహారంలా "యషిగావా" కెమేరా తూగాడుతూంది. నేను చార్మినార్ కాలుస్తాను. అగ్గిపెట్టెల ధర బాగా పెరిగిందని పక్కవాడి చుట్టతోనే ముట్టిస్తాను, నా సిగరెట్టుని. కాని చార్మినార్ కాల్చడానికి అతని యెదుట నాకు సిగ్గేసింది. బియ్యేని అనిపించుకుని, పరిషత్తు ప్రెసిడెంటుగారి చలవవల్ల బి.డి.వో. ఆఫీసులో ఎల్. డి. సి. గా గుమాస్తా గిరీ వెలగబెడుతున్నాను ఆ ర్నెల్లై. బ్రహ్మరుద్రాదులు దిగి వచ్చినా, చెయ్యి తడి చేస్తేనేగాని హరిజనులు ఇళ్ళ స్థలాలకు పట్టాలకు అర్జీలు అందుకోని ఖరాఖండీ మనిషిని గనక ఆకలిఅంటే యేఁవిటో యెరక్క కాలక్షేపం చేయగల్గుతున్నాను యిన్నాళ్ళూ. ఈ ధరవరల కలవరంలో యిహమీదట యెలాగేనా రేట్లు హెచ్చు చెయ్యకతప్పదు. ఇల్లాలి కడుపులో ఓ కొత్త గుడ్డు గూడుకట్టుకుంది. ఒక గుడ్డో. రెండుగుడ్లో యెవరు చెప్పగలరు. లవకుశులు కాకూడదా యేఁవిటి? ఉబ్బిన పొట్టతో దీన్ని ఈ తలగడ బియ్యంతో దాని పుట్టింటికి చేర్చడవే బుద్ధిమంతుల లక్షణం. అదిగో అచ్చుతాపురం రానే వచ్చింది. బస్సు ఆగిందో, లేదో బొచ్చెలు పట్టుకున్న జీవచ్ఛవాలు బస్సుని చుట్టు ముట్టేశాయి. ఈ అనాథ ప్రేతాలు బస్సులో చొరబడి బియ్యపు తలగడని పీకి పిండెట్టుతాయేఁవో అన్న భయంతో ప్రియుడు ప్రేయసిని హత్తుకున్నట్లు సినిమా ఫేషన్‌లో తలగడను గుండెలకి హత్తుకున్నాను. పాపం

చుట్టుకోకుండా వుండేందుకు భక్తితో భయంతో హనుమాన్‌చాలీశా మననం చేసుకుంటూ పదిపైసల కాసు గిరాటేసి ధర్మం చరించాను— ఓ బొచ్చెలో. బస్సు కదిలింది. బస్సువెంట పరిగెత్తాయి—— వాహకుల్లేని శవాల ఆశలు— పేలాలు ఏరుకుందుకు శవంవెంట పరుగెత్తే కుర్రకుంకల్లా. బస్సులో దివ్యప్రభతో, ప్రాభవంతో వెలుగుతూన్న వడ్డీకాసులవాడు ఆ శవాల ఆశలని తెల్లని కాసులతో చల్లార్చలేదు.

ఇంకేంవుంది- మరో అరగంటలో శంకరాపురం.... అల్లదిగో శంకరాపురం రుద్రభూంవి. మెత్తని చెయ్యి నా వంటిని తాకింది "నాకు డోకొస్తూందండీ!" అని నా చెవిలో సవసవ. నాకు వళ్లు మండింది. "డోకులకేనా ఓ వేళాపాళా వుండొద్దూ? అదుగో శ్మశానం. ఓ పావుగంట ఓపిక పట్టు!" అన్నాను గుసగుస గొంతుతో ఘోషిస్తూ. "నన్ను కోంబడకండి. ఏం చేసేది నేను?" అని ఏడుపు గొంతు బెక్కు. "అయితే నామీద కక్కిపొయ్యి!" అన్నాను. కంఠంలో విషంలా పొంగుతూన్న కోపాన్ని అణుచుకుంటూ. "కండక్టరుతో బస్సుని ఓ క్షణం ఆపమని చెబుదురూ!" అని మొర మారుమోగుతున్న నిశ్శబ్ద కంఠం.

"బాగుంది నీ వాలకం. మా ఆవిడెకి వేవిళ్ళండీ. బస్సు ఆపుచేస్తే మా ఆవిడె హాయిగా డోక్కుంటుందండీ- అని కండక్టరుతో చెప్పమన్నావా? నిన్ను కట్టుకున్నాక నాకు సిగ్గుశరాలు బొత్తిగా పోయాయనుకున్నావా ఏంవిటి?" అని మంద్ర స్వరంతో నా జవాబు. "దెప్పకండి బాబూ, మీకు పుణ్యముండేను. ఇహ ఆపుకోలేనండీ!" అని రుద్ధకంఠంతో నయాగారా జలపాతంతోసహా వేడుకోలు, "నేను బయల్దేరేప్పుడే అన్నాను- భోంచేసి బస్సు ప్రయాణం చేస్తే నీకు డోకులు తప్పవూ పావుసేరు బియ్యం దండగా. బరువుగా వున్నావు. వొఠ్ఠి కడుపుతో బయల్దేరు, పొద్దున్న కక్కిపోయనే పోశావు" అంటే విన్నావా? ఊంహూ! ఆ పావుసేరు గింజలూ మీ అమ్మకి కలిసొస్తాయని పీకమొయ్యా మెక్కావు. మెక్కి బయల్దేరావు" అని చల్లని చురక మెల్లిగా అంటించాను. "నన్ను చంపుకు తినకండి బాబూ! గొంతుకలో కొచ్చేసింది కక్షు!" అని యేడుపుతో మిళాయించిన బెదరింపు. "ఐతే గొంతుకలో కొంగు కుక్కుకో?" అని ఆగ్రహంతో మేళవించిన సలహాయిచ్చాను.

బస్సాగింది. ఎక్కడ్నుంచి వచ్చాయో మిడతల దండులా గింజలు దండుకుందుకు కొనవూపిరితోవున్న శవాల పిండులు— ఓ అరచేత ప్రాణాలు పెట్టుకునీ, ఓ అరచేత బొచ్చెలు పట్టుకునీ ఎంవుకలగూళ్ళు, చంకని బియ్యపు తలగడా, చేత బట్టల మూటా పట్టుకుని, యిల్లాలిని నడిపించుకుని బస్సుదిగాను. దిగి- నాలుగడుగులు నేను ముందుకేశానో లేదో- మా ఆవిడె నోట్లో కుక్కుకున్నకొంగు వూడబెరుక్కుని భళ్ళున వాంతి చేసుకుంది. వమనం నోరు విడిచి నేలమీద పడిందో లేదో— మమ్మల్ని చుట్టుముట్టిన ప్రాణాల్లేని పీనుగుల కాళ్ళ సందుల్నుంచి దూరి దొచ్చుకొచ్చిన చచ్చి బతికేవున్న పదేళ్ళ పసి కంకాళాలు నాలుగు - డోకునుంచి పడిన మెతుకుల్ని యేరుకుని- డొక్కుతో వాళ్ళు కూడా తెచ్చుకున్న నీళ్ళతో కడిగి- తినేశాయి!! లిప్తపాటులో జరిగిపోయిందంతానూ.

నా కళ్ళ ఎదుట కంద్రడాలి ద్రుశ్యాన్ని చూసినా నమ్మలేకపోయాను!

ఈ కర్మభూంవిలో ఈ ఘోరకలి, ఆకలి, ఆకలి.

అన్నపూర్ణ వెలిసిన ఈ గడ్డమీద - రత్నగర్భ అయి—

రాజనాలు పండే ఈ గడ్డమీద—కక్కిన మెతుగులు కతుకుతూన్న ఆకలి!!

●

[కథ ముగింపు కొంచెం జుగుప్సాకరంగా వున్నట్టు మీకు తోపించవచ్చు. కాని ఆ ఉదంతం వమనంలోని మెతుగులు కడుక్కుని తినడం కల్పితం కాదు- అచ్చంగా యదార్థంగా జరిగినదీ. 'New age' 1974 నవంబరులో ఆ పత్రిక బీహారు విలేకరి పత్రికకు తన లేఖ రాస్తూ ఈ ఉదంతాన్ని తాను కళ్ళారా చూశానని రాశాడు. ఆ ఉదంతం స్ఫురణతో ఈ కథ అల్లాను. బస్సు ప్రయాణం. స్మగుల్డు వ్యక్తి. వేవిళ్ళు-ఇవన్నీ నా కల్పనలు. వమనంలోని మెతుగులు బిచ్చగాళ్ళు తినడం మాత్రం యదార్థంగా జరిగిన ఉదంతం. New age' తేదీ ఇదమిద్ధంగా చెప్పలేకపోతున్నాను. ఆ తారీఖు నోటు చేసుకోలేదు. 1974 నవంబరు సంచిక అని మాత్రం చెప్పగలను.]

—రచయిత


## గొప్ప అవకాశం : "యువరాజు" 8-6-81 వరకు రు. 15/- మాత్రమే!

"యువరాజు"

"యువరాజు" బౌండ్ ఎడిషన్ బుక్ షాపులలో కొన్నవారు పుస్తకంలోని కూపన్ నెంబర్ ఉదహరిస్తూ, తమ పూర్తి అడ్రస్ మాకు తెలియజేస్తే, ఒక ప్రత్యేక సదుపాయం పొందుతారు.